విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



మంగళవారం 5, ఆగస్టు -2025 4 పేజీలు

సర్వేపల్లి ఏఎంసీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

ప్రమాణ స్వీకారానికి భారీగా పాల్గొన్న టిడిపి నేతలు

విశాలాంధ్ర -మనుబోలు : సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో ఏఎంసీ చైర్మన్ గాలిరామకృష్ణారెడ్డి ,వైస్ చైర్ పర్సన్ అరుణమ్మతో పాటు డైరెక్టర్లు బోలా శీను,ఉడతా హరిబాబును వెంకటాచలం కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి

2 లో

స్మార్ట్ మీటర్లు వద్దే వద్దు

వామపక్షాలు నెల్లూరులో నిరసన ర్యాలీ, సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలు తక్షణమే ఆపాలని వామపక్ష నేతలు డిమాండ్ చేశారు. వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మినీ బైపాస్ జ్యోతిరావు పూలే విగ్రహం సెంటర్ వద్ద నుండి మిలీనియం విద్యుత్ సబ్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం సబ్ స్టేషన్ ఎదుట నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే పగలగొట్టమని చెప్పిన కూటమి ప్రభుత్వ నేతలు మీటర్లు బిగించే చర్యలు ఇప్పుడు వేగవంతం చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజలపై భారాలు మోపే విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించే చర్యలు తక్షణమే నిలుపుదల చేయాలన్నారు. పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజల నెత్తిన గుది బండగ మారే స్మార్ట్ మీటర్లు మాకొద్దు అని నినదించారు. అదానీ కంపెనీకి విద్యుత్ వ్యవస్థను అమ్మివేసే విధానాలలో భాగంగా బిగించే ఈ స్మార్ట్ మీటర్లు మాకు వద్దు అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ నాయకులు రామరాజు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు రాంబాబు, ఎస్‌యు సిఐ జిల్లా కార్యదర్శి బసవరాజు,సిపిఐ ఎంఎల్ నాయకులు

2 లో

పార్లమెంట్‌లో సెక్టార్ స్కిల్ కౌన్సిల్‌లను ఏర్పాటు చేసిందనేది వాస్తవమా - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

ఏపీలో పెట్రోలియం,గ్యాస్ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వండి- ఎంపీల విజ్ఞప్తి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ దేశంలో పరిశ్రమ సహాయంతో దాదాపు 40 సెక్టార్ స్కిల్ కౌన్సిల్‌లనుఏర్పాటు చేసిందనేది వాస్తవమా అని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరా తీశారు. సోమవారం లోక్‌సభలో ఈ మేరకు సెక్టార్ స్కిల్ కౌన్సిల్‌ల ఏర్పాటుపై పలు ప్రశ్నలు వేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా వారీగా ఏర్పాటు చేసిన ఎస్‌ఎస్సి ల వివరాలు కోరారు. వివిధ రంగాల శిక్షణ ప్రదాతలకు ఎన్‌ఎస్‌డీసీ ఇస్తున్న మద్దతు, రాష్ట్రంలోని సంబంధిత రంగాలకు అందించబడిన సహాయం వివరాలు ఆరా తీశారు. వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. కేంద్ర స్కిల్డెవలప్‌మెంట్‌ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థదేశవ్యాప్తంగా 36 సెక్టార్ స్కిల్ కౌన్సిల్‌లను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ ఎస్‌ఎస్సి లు సంబంధిత రంగాల నైపుణ్యాభివృద్ధి అవసరాలను గుర్తించడంతో పాటు నైపుణ్య సామర్థ్య ప్రమాణాలను నిర్ణయించడం తప్పనిసరి. ఎస్‌ఎస్సి లు ఎప్పటికప్పుడు నైపుణ్య అంతరాల అధ్యయనాలను నిర్వహిస్తాయని, అవసరమైన నైపుణ్యాలపై సమాచారాన్ని అందిస్తాయన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శ్రామిక శక్తిని సిద్ధం చేసే క్రమంలో ప్రభుత్వానికి ఈ అధ్యయనాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు.ఎస్‌ఎస్సి లు దేశవ్యాప్తంగా పనిచేస్తాయని, ఫర్నిచర్ %ద% ఫిట్టింగ్స్ స్కిల్ కౌన్సిల్, %ఖ-ఖమా% సెక్టార్ స్కిల్ కౌన్సిల్, ఇండియన్ ఐరన్ %ద% స్టీల్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్, టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్ అనే 4 ఎస్‌ఎస్సి లుతమ ప్రతినిధులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నియమించి పనిచేయిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల్లో %ూూజ%లు నైపుణ్య అంతర అధ్యయనాలు చేశాయని వివరించారు.జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ స్కిల్ ఇండియా మిషన్ కింద అక్రిడిటేషన్, సామర్థ్యం పెంపు, ఫెసిలిటేషన్ సెంటర్ వంటి మద్దతును అందిస్తుంది. ఇందులో స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ ద్వారా శిక్షణ

2 లో

రామాయపట్నం పోర్ట్‌కు రైలు కనెక్టివిటీ ఇవ్వండి

రాజ్యసభలో బీద మస్తాన్‌రావు యాదవ్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్ట్‌కు రైలు కనెక్టివిటీ అభివృద్ధిపై రాజ్యసభలో బీద మస్తాన్ రావు యాదవ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సమాధానం ఇస్తూ రామాయపట్నం పోర్ట్ నుండి తెట్టు రైల్వే స్టేషన్ వరకు రైలు కనెక్టివిటీ పనులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మెరైటైం బోర్డు ద్వారా గతి శక్తి మల్టీ మోడల్ కార్గో టెర్మినల్ పాలసీ కింద చేపట్టబడ్డాయి. ఈ ప్రాజెక్టు కోసం భారత రైల్వే అన్ని అనుమతులు, మంజూర్లు సహాయాలను కల్పించిందని తెలిపారు. బిట్రగుంట స్టేషన్‌లో కొత్త స్టేషన్ భవనం, ప్లాట్‌ఫారాలు, వెయిటింగ్ హాల్, 3 మీటర్ల ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ వంటిపనులు

2 లో

భూగర్భంలో గ్యాస్ నిక్షేపాల కోసం “మిషన్ అన్వేషణ

విశాలాంధ్ర-కావలి : కావలి తీరప్రాంతంలో ఓయన్ జిసి వారు పెట్రోల్, గ్యాస్ నిక్షేపాల కోసం సర్వే చేపట్టారు. ఆ మేరకు త్రవ్వకాలు చేస్తున్న అడ్వాంట్ కంపెనీ ప్రతినిధులు సోమవారం కావలి ఎం సన్నీ వంశి కృష్ణ రెవిన్యూ డివిజనల్ అధికారి, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ను కలిసి వివరాలు తెలిపారు. భూగర్భంలో పెట్రోలు డీజిల్ గ్యాస్ నిక్షేపాలు ఉన్నాయని ఉద్దేశంతో ఓయన్‌జిసి ఆదేశాల మేరకు జిల్లాలోని సముద్ర తీర మండలాల్లో మిషన్ అన్వేషణ పేరుతో క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహి

2 లో

రైతు సమస్యలను తక్షణం పరిష్కరించండి : వైసీపీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కూటమి ప్రభుత్వంలో రైతులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని వైసీపీ నేతృత్వలో నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జాయింట్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైఎస్‌ఆర్సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డిల ప్రభుత్వ హయాంలో సమయానికి వర్షాలు కురిసి రైతులు పంటలు బాగా పండించుకుంటూ ప్రభుత్వం నుంచి రైతులు అందిస్తున్న సహకారంతో అనుకున్న సమయానికి రైతులకు విత్తనాలు ఎరువులు, అందించేవారన్నారు. ఎలాంటి విద్యుత్ అంతరాయాలు లేకుండా పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేదన్నారు. రైతులు ఎంతో సుభిక్షంగా ఉండేందుకు దోహదపడిందని తెలిపారు.అదే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 2014-19 ఐదేళ్ల కాలంలో వర్షాలు లేక రైతులు భూములను అమ్ముకొన్నపరిస్థితులు మనందరంచూసామన్నారు.ఈరోజు

2 లో

స్మార్ట్ మీటర్లు వద్దే వద్దు

(మొదటి పేజీ తరువాయి)
యానాదయ్యలు మాట్లాడారు. అదాని కంపెనీకి విద్యుత్ రంగాన్ని అప్పనంగా కట్టబెట్టేందుకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని ప్రజలకు పిలుపునిచ్చిన కూటమి ప్రభుత్వ నాయకులు అధికారం రాగానే వాటిని వేగంగా బిగించేందుకు చర్యలు చేపట్టడం సిగ్గు పడాల్సిన చర్య అని అన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించిన తర్వాత విద్యుత్తు పంపిణీ ప్రభుత్వ ఆధీనంలో లేకుండా పూర్తిగా ప్రైవేటు కంపెనీల అజమాయిషి లోకి వెళుతుందని అన్నారు. తక్షణమే స్మార్ట్ మీటర్లు బిగించేచర్యలుఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో మరో విద్యుత్ ఉద్యమం పెద్ద ఎత్తున వామపక్షాల నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి సయ్యద్ సిరాజ్,షాన్వాజ్, కె.ఆంజనేయులు సుబ్బరాయుడు, సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తిశ్రీనివాసులు, పి.సూర్యనారాయణలతో పాటు పలువురు వామపక్ష ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతు సమస్యలను తక్షణం పరిష్కరించండి : వైసీపీ

(మొదటి పేజీ తరువాయి)
అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలను గాలికి వదిలేసి ప్రతి పక్షవైఎస్ఆర్సిపి పార్టీ నేతలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేయడం వారిని ఏ విధంగా ఇబ్బంది పెట్టాలో అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేస్తూ రాక్షస పాలన సాగిస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఇచ్చిన వెంటనేఅన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.20 వేలు అందిస్తామని చెప్పి..గత ఏడాది రైతులను ప్రభుత్వం దగా చేశారని మండిపడ్డారు.గత ఏడాది అన్నదాత సుఖీభవ కింద 20 వేలు ఈ ఏడాది మరో 20 వేలు మొత్తం 40 వేల రూపాయలు అందించాల్సి ఉండగా టీడిపి ప్రభుత్వం7 వేల మంది రైతులకు కోత విధించారన్నారు. వైసిపి ప్రభుత్వంలో రైతులకు సకాలంలో ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందజేసేందుకు జగన్మో హన్ రెడ్డి 10,778 రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లోఎప్పుడైనా రైతులు ఇలాంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కొన్నది చూసి ఉంటామాచెప్పాలన్నారు. ఈ పరిస్థితుల్లో జిల్లాలో రైతులువారి ఇబ్బందులు చెప్పుకు నేందుకు రోడ్ల మీదకు వచ్చి ధర్నా చేయాల్సిన పరిస్థితి తలెత్తుతున్నాయి అన్నారు.రైతులకు ఎరువులు, యూరియా..కొరత లేకుండాచర్యలుతీసుకోవాలన్నారు. అలాగే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని వైఎస్ఆర్సిపి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మేరీగి మురళీధర్, నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి,సుళూరుపేట నియోజకవర్గ ఇంచార్జ్ కిలివేటి సంజీవయ్య,కాకాణి పూజిత తదితరులు పాల్గొన్నారు.

రామాయపట్నం పోర్ట్‌కు రైలు కనెక్టివిటీ ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)
పూర్తయ్యాయని,దివ్యాంగుల కోసం ప్రత్యేక మార్గాలు, రోడ్డుఅభివృద్ధిపనులు కొనసాగుతున్నాయని రైల్వేమంత్రితెలిపారు.కావలి స్టేషన్‌లో నూతన భవనం,వెయిటింగ్ హాల్, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, షెల్టర్లు పూర్తయ్యాయి.లిఫ్ట్‌లు, దివ్యాంగుల మార్గాలునిర్మాణంలో ఉన్నాయని, స్టేషన్ అభివృద్ధి కొనసాగుతుందని మంత్రి తెలిపారు.అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్కిందరాష్ట్రంలో73స్టేషన్లుఎంపికయ్యాయని, 2025%-%26 సంవత్సరానికి2,913 కోట్లు కేటాయించగా, జూన్ 2025 నాటికి 726 కోట్లు ఖర్చు చేశారని కేంద్ర మంత్రి తెలిపారు.

ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో మొత్తం 566 ఫిర్యాదులు

విశాలాంధ్ర- నెల్లూరు : నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శాఖ కూడా ప్రజా ఫిర్యాదులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు విషయంలో ఆడిట్ నిర్వహించుకోవాలని సూచించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 566 ఫిర్యాదులు అందాయని అందులో అధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి-205,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు సంబంధించి -32, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-48, పంచాయతీరాజ్-51, స్కూల్ ఎడ్యుకేషన్-22మరియు పోలీస్ శాఖకు సంబంధించి-95 మిగతావి ఉన్నాయన్నారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖ అధికారులకు అందజేసి త్వరితగతిని పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కార విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.

భూగర్భంలో గ్యాస్ నిక్షేపాల కోసం “మిషన్ అన్వేషణ

(మొదటి పేజీ తరువాయి)
స్తున్నారు. కావలి అల్లూరు దగదర్తి బోగోలు విడవలూరు కొడవలూరు జలదంకి కలిగిరి వింజమూరు దుత్తలూరు తదితర మండలాలలో ఆయిలో నిక్షేపాలు ఉన్నాయని ఓ యన్ జి సి అధికారులు వారు సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు కనుక గ్రామస్తులు రైతులు ప్రతి ఒక్కరూ ఈ యొక్క సర్వే కి మండల తహసిల్దార్ అందరూ సహకరించాలని ఎం సన్నీ వంశీకృష్ణ తెలియపరిచారని అడ్వంట్ కంపెనీ పిఆర్ఓ దూడల సుధీర్ పేర్కొన్నారు.

సమాజం నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా తొలగించేందుకు అందరూ కట్టుగా కృషి : కలెక్టర్

విశాలాంధ్ర- నెల్లూరు :సమాజం నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిగా తొలగించేందుకు అందరూ కట్టుగా కృషి చేయాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య కోరారు.సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ గురించి జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తో కలసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే అక్టోబర్ 2 వ తేదీ నాటికి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా తొలగించాలని ముఖ్యమంత్రి ఆశయమని, అందుకనుగుణంగా అధికారులందరూ కృషి చేయాలన్నారు. సమాజంలో ప్లాస్టిక్ వినియోగం మహమ్మారిలా తయారైందని, దీనిని నిరోధించకపోతే భవిష్యత్తు రోగగ్రస్తమవుతుందన్నారు. ప్రధానంగా రోజువారీ జీవితంలో బయటికి వెళ్ళిన ప్రతిసారి చేతి సంచిని వినియోగించుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. మొదటిగా అధికారులు తమ నుండే ప్లాస్టిక్ నియంత్రణ మొదలు పెట్టాలన్నారు. ఇటువంటి ప్లాస్టిక్ సంచుల తయారీ కు జిల్లాలో ఎటువంటి అనుమతి లేదని ఇతర ప్రాంతాల నుండి దిగుమతి అవుతున్న వాటిని వివిధ రకాల చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేపట్టాలన్నారు. అదేవిధంగా హెూల్సేల్ వ్యాపారం జరిగే ప్రదేశాల్లో నియంత్రించేందుకు దాడులు చేపట్టాలన్నారు. ఇందుకు ప్రత్యేకంగా జిల్లాస్థాయిలో మల్టీ డిపార్ట్మెంట్ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. అయితే చవకగా దొరికే ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా చేతి సంచులను తక్కువ ధరకు అందించగలిగినప్పుడే విజయవంతం అవుతుందన్నారు. ఇందుకోసం మెప్మా ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల ద్వారా తక్కువ ధరకు దొరికే సంచుల తయారీకి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ పోలీసు, రవాణా, సివిల్ సప్లై, మార్కెటింగ్ తదితర శాఖలు తమ విధుల్లో భాగంగా నిర్వహించే చెక్ పోస్టుల తనిఖీలలో ప్లాస్టిక్ కవర్ల రవాణాను విధిగా తనిఖీ చేయాలన్నారు. తనిఖీల అనంతరం సంబంధిత పంచాయతీ సెక్రటరీ ద్వారా పెనాల్టీ విధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగాఆర్టీసీ సిబ్బంది బస్సులలో ప్లాస్టిక్ సంచుల రవాణా ను నిరోధించాలన్నారు. కూరగాయల మార్కెట్లు, రైతు బజార్లు, దేవాలయాలు, ఆర్టీసీ బస్టాండ్లు తదితర రద్దీ ప్రాంతాల్లో ప్లాస్టిక్ సంచులను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ శ్రీధర్ రెడ్డి, డిటిసి చందర్, డీఎస్ఓ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు



సర్వేపల్లి ఏఎంసీ పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

(మొదటి పేజీ తరువాయి)
చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూరైతులు పండించిన పంట నిల్వ కోసం ఏఎంసీ ద్వారా గోదాముల నిర్మాణానికి కృషి చేస్తాంసెస్ వసూలు ద్వారా గత ఏడాది సర్వేపల్లి ఏఎంసీకి రూ.2.30 కోట్లు ఆదాయం వచ్చింది 2శాతం లెక్కన వేసుకుంటే పుట్టికి రూ.380 అవుతుంది.లక్ష ఎకరాల్లో సగటున 4 లక్షల పుట్ల ధాన్యం దిగుబడి వస్తుంది.ఈ లెక్కన ఏఎంసీకి సెస్ రూ.15 కోట్లకుపైగా రావాలి2021-23లో రూ.1.61 కోట్లు, 2023-24లో రూ.1.84 కోట్లు మాత్రమే రాబడి వచ్చింది రెగ్యులర్ ఉద్యోగులు ఇద్దరు మాత్రమే ఉండగా,8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.10 మంది ఔట్ సోర్సింగ్ విధానంలో కొనసాగుతున్నారు. సిబ్బంది కొరత సమస్యను అధిగమించి ఏఎంసీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందిసెస్ వసూలు ద్వారా వచ్చిన ఆదాయంతో పొలాల మధ్య రైతులకు అవసరమైన బాటలు, డొంకలు బాగు చేసుకోవచ్చున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వేపల్లి రూ.2.70 కోట్ల అంచనాలతో పలు పనులను ప్రతిపాదించాం.2014-19 మధ్య పొదలకూరులో మార్కెట్ యార్డు ప్రాంగణాన్ని బాగా అభివృద్ధి చేసుకున్నామని 47 నిమ్మకాయల కొట్లతో పాటు అంతర్గతంగా సిమెంట్ రోడ్లు ప్రహరీ తదితర సౌకర్యాలు ఏర్పడ్డాయి. వరి సాగు చేసే రైతులకు ఆదాయం చాలా తక్కువగా ఉంటోంది. ఎంతో కష్టపడి సేద్యం చేస్తే ఆదాయం రూ.25 వేలు నుంచి 30 వేలు లోపే పరిమితమవుతోందిని, ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది రైతులే ఉండటం ఆందోళన కలిగించే అంశంప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరైనా సరే రైతు ప్రయోజనాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వి. రామకృష్ణయ్య, మధు నాయుడు, సానే వెంకట రమణయ్య, ముంగర విజయభాస్కర్ రెడ్డి, మురళి నాయుడు, శివుడు రాజా గౌడు, చిట్టిబాబు, అమీర్ భాష పెద్ద ఎత్తున టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లో సెక్టార్ స్కిల్ కౌన్సిల్‌లను ఏర్పాటు చేసిందనేది వాస్తవమా - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
మౌలిక సదుపాయాలు, డిజిటల్ సాధనాల వినియోగం, నేషనల్ ఆక్యుపేషనల్ స్టాండర్డ్స్ తో పాఠ్యాంశాల అమరిక, ప్లేస్‌మెంట్ లింకేజీలు వంటివి ఉన్నాయన్నారు. ఎన్ఎస్డీసీ.ఆంధ్రప్రదేశ్‌లో ఆరోగ్య సంరక్షణ, నిర్మాణం, లాజిస్టిక్స్, రిటైల్ వంటి రంగాల్లో భాగస్వామ్యం కలిగి ఉందని సమాధానం ఇచ్చారు.

ఏపీలో పెట్రోలియం,గ్యాస్ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వండి- ఎంపీల విజ్ఞప్తి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోలియం,గ్యాస్ రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఇంధన మౌలిక సదుపాయాలను బలోపేతం చేసేందుకు వివిధ ప్రతిపాదనలను వేగవంతం చేయాలని టిడిపి ఎంపీల బృందం సోమవారం కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరిని కలిసి విన్నవించారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహా ఇతర ఎంపీలు రాష్ట్రానికి సంబంధించిన మూడు కీలకమైన ప్రతిపాదనలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వీటి ద్వారా రాష్ట్రంలో ఆర్థిక అభివృద్ధితోపాటు సామాజిక సంక్షేమ అభివృద్ధి జరుగుతుందన్నారు.నెల్లూరు పార్లమెంటు పరిధిలోని రామయపట్నం వద్ద బిపిసిఎల్ రిఫైనరీ ఏర్పాటును వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీల బృందం విజ్ఞప్తి చేసింది. దాంతోపాటు ఓఎన్ జీసీ జాక్-అప్ రిగ్ కాంట్రాక్టును ఇవ్వడానికి హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని 65.40 లక్షల మంది దీపం లబ్ధిదారులందరినీ ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద తగిన ప్రయోజనాలను అందించాలని కోరారు.ఈ ప్రతిపాదనలు జాతీయ ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉంటాయని, జాతీయ ఇంధన భద్రతకు ఉపయోగపడతాయని, కాబట్టి సకాలంలో తగినచర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

కేంద్రమంత్రి మన్‌సుఖ్ మాండవీయతో ఈఎస్ఐ హాస్పిటల్‌పై ఎంపీ వేమిరెడ్డి చర్చ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటును వేగవంతం చేసేలాఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషి చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ని,ఈఎస్ఐసీ డైరెక్టర్ జనరల్ అశోక్ కుమార్ సింగ్‌ని కలిసిన ఎంపీ వేమిరెడ్డి సోమవారం పార్లమెంట్ భవనంలోకి కేంద్ర మంత్రి కార్యాలయంలో మన్‌సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడుతో కలిసి

కేంద్రమంత్రి కార్యాలయానికి వెళ్లిన ఎంపీ

వేమిరెడ్డిఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుపై సుధీర్ఘంగా చర్చించారు. హాస్పిటల్ ఏర్పాటుకు సంబంధించి అన్ని అంశాలను వివరించారు. ఇప్పటికే స్థల పరిశీలన పూర్తయినట్లు పేర్కొన్నారు. సిబ్బంది క్వార్టర్స్ కు కూడా స్థలాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ మేరకు త్వరితగతిన హాస్పిటల్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. దాంతో సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రినెల్లూరులో హాస్పిటల్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష : సూపర్వైజర్

విశాలాంధ్ర -మనుబోలు : తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్షని మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ తెలిపారు. మనుబోలు మండల పరిధిలోని అక్కంపేట సచివాలయం వద్ద అక్కంపేట బీసీ సెంటర్, వడ్లపూడి, గొట్లపాలెం, లింగారెడ్డి పల్లె గ్రామాల అంగనవాడి టీచర్లు అక్కంపేట సచివాలయంనందు తల్లిపాల వారోత్స వాలు మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మజ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి నుండి మొదటిసారిగా వచ్చే ముర్రుపాలను బిడ్డకు తాగించడం వల్ల వారిలో వ్యాధినిరోధిక శక్తి పెరుగుతుందని తెలిపారు.తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ఆగస్టు ఒకటి నుండి 7వ తేదీ వరకు మనుబోలు మండలంలోని అన్ని అంగనవాడి కేంద్రాలలో నిర్వహిస్తున్నామని అందులో భాగంగా సోమవారం మనుబోలు మండలంలోని అక్కంపేట సచివాలయంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించినట్టు ఆమె తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో అందించే పోష్టి కాహారం బిడ్డతో పాటు తల్లులకు కూడా మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు: జనావసుందరి, మస్తానమ్మ, భారతి,మాదవి, వెంకట రమణమ్మ, ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి ఝాన్సీ ,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకుంటున్న జర్నలిస్టు కందికట్టు నారాయణ

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణం నివాసులు కీ.శే కందికట్టు శంకరయ్య 17వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు కోడలు ప్రముఖ పాత్రికేయులు కందికట్టు నారాయణ - శ్యామల దంపతులు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా తుఫాన్ నగర్,జంగాల కాలనీలోని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ ప్రముఖ పాత్రికేయులు కందికట్టు.నారాయణ కొన్ని సంవత్స రాలుగా తమ సంస్థ ద్వారా పేదలకు సేవలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకుం టున్నారని తెలిపారు.దానిలో భాగంగానే నేడు వారి తండ్రి కీ శే కందికట్టు. శంకరయ్య జ్ఞాపకార్థంగా పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దాత జర్నలిస్టు కందికట్టు. నారాయణకు ధన్యవాదాలు తెలిపారు.వారి తండ్రి శంకరయ్య పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉన్నామని తెలిపారు.

ఇంటి నివేశన స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-ముత్తుకూరు : గత 40 ఏళ్లుగా తమ గ్రామంలోని ఏ ఒక్కరికి కూడా ఇంటర్నేషనల్ స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవని ప్రస్తుతం ఇంటి ఎలివేషన్ స్థలాలను తమకు వెంటనే ఇవ్వాలని దొరువుల పాలెం పంచాయతీ, మిట్టపాలెం దళితులు తాసిల్దార్ స్వప్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిట్టపాలెం గ్రామంలో ఇంటిని వేసిన స్థలాలు హరిజనులకు ఇవ్వలేదని, అందువల్ల గత 40 ఏళ్లుగా ఒకే స్థలంలోని ఇల్లు కట్టుకొని జీవనం సాగించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అయితే తమ గ్రామంలో ఈపూరు బిట్ వన్ ఏ, సర్వేనెంబర్ 906లో.1.72 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నదని అందులో కొంతమేర సిమెంట్ రోడ్డు వేయగా కొంతమేర భూమి అలాగే ఉందని ఆ భూమిలో హరిజనులైన తమకు ఇంటిని వేసిన స్థలాలు ఇచ్చి శాశ్వత గృహ నిర్మాణం పదం కింద ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ ఫోన్లను సిడిపిఓ ఆఫీసులో అందించిన అంగనవాడి వర్కర్లు

విశాలాంధ్ర-కావలి : సిఐటియు అనుబంధ రాష్ట్ర అంగనవాడి వర్కర్స్ యూనియన్ పిలుపుమేరకు కావలి ప్రాజెక్టు పరిధిలో 14 సెక్టార్లకు చెందిన అంగన్వాడి వర్కర్లు సోమవారం కావలి సిడిపిఓ ప్రాజెక్టు ఆఫీసులో ప్రభుత్వ సెల్ఫోన్లను ఇవ్వడం జరిగింది.అనంతరం సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ అంగనవాడి వర్కర్లకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్ లో సక్రమంగా పనిచేయక పోవడంతో వర్కర్లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఫోను యాప్ల ద్వారా పని భారం విపరీతంగా పెరిగిందని ఫోన్లో సక్రమంగా పనిచేయకపోవడంతో సెంటర్లో వర్క్ సక్రమంగా జరగక పోవడంతో పని ఎందుకు జరగడం లేదని అధికారుల ఒత్తిడి ఎక్కువైందని దీని వలన వర్కర్లు ఆందోళనకు గురవుతున్నారని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అంతేకాకుండా పనికి తగిన వేతనం ఇవ్వడం లేదని హెల్పర్లు ప్రమోషన్లు గ్రాడ్యూటీలో మార్పులు జరగడం లేదని ఫోను యాప్ ద్వారా పని భారం పెరిగినందున ఈ పని చేయలేమని రికార్డ్ చేస్తామని వర్కర్లు చెబుతున్నారని గతంలో అంగనవాడి వర్కర్లు 42 రోజులు సమ్మె చేసినప్పుడు ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు అప్పుడు అంగనవాడిల సమ్మె న్యాయమైనదని మేము అధికారంలోకి వస్తే మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత అంగనవాడిల సమస్యలను పరిష్కరించకుండా పని భారాన్ని పెంచి పనికి తగిన వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు న్యాయమని ఇప్పటికైనా ప్రభుత్వం అంగనవాడి వర్కర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని హెల్పర్లకు ప్రమోషన్లు, గ్రాడ్యుటీలో మార్పులు చేయాలని మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లగా మార్పు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేయవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి కృష్ణయ్య అంగనవాడి వర్కర్స్ యూనియన్ నాయకులు జయంతి, సుభాషిని విజయ లత, రఘు రావమ్మా, సౌజన్య, వజ్రమ్మ తోపాటు అంగనవాడి వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తల్లిపాలుతోనే ఆరోగ్యం : సూపర్వైజర్ రంగమ్మ

విశాలాంధ్ర-ముత్తుకూరు : పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడం వల్ల వారు ఎంతో ఆరోగ్యంగా పెరిగే అవకాశం ఉంటుందని ఐసిడిఎస్ పెడతా పోలూరు సెక్టర్ సూపర్వైజర్ రంగమ్మ తెలిపారు. సోమవారం మండలంలోని తాళ్లపూడి దళితవాడలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా ఆగస్టు ఒకటి నుండి 7వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. తల్లిపాలు బిడ్డకి తాగించడం వల్ల బిడ్డకు మేదో శక్తి కూడా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అలాగే పుట్టిన వెంటనే వచ్చే ముర్రుపాలెం బిడ్డకు తాగించాలన్నారు. మొదటి టీకాగా బిడ్డకు పని చేస్తుందన్నారు. అలాగే శిశువును న్యూమోనియా, అది సార, క్యాన్సర్ వంటి రోగాలు రాకుండా తెలిపారు నిరోధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ విజయ్ కుమార్, శ్రీనివాసులు అంగన్వాడి వర్కర్లు స్రవంతి, గంగాభవాని, పావని తదితరులు పాల్గొన్నారు.

ఎస్టిలకు కలువాయి సచివాలంలో ప్రత్యేక ఆధార్ కేంద్రం

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రమైన కలువాయి సచివాలయం 2 వద్ద ఎస్టీ లకు ప్రత్యేక ఆధార్ కేంద్రం సోమవారం కలువాయి సచివాలయల అడ్మిన్ సుధాకర్ సచివాలయం ప్రాంగణంలో ఆధార్ కోసం వచ్చే వారికి మంచినీటి సదుపాయం కల్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ నమోదు సెంటర్లో నిరుపేదలైన ఎస్ సి, ఎస్‌టిలకు ఎటువంటి ఐడీ ప్రూఫ్ లు లేకుండా ఉన్న వారికి ఆధార్ నమోదు కేంద్రంలో కొంతమంది గిరిజనులకు నివాసపత్రాలు (డొమిసేల్ సర్టిఫికెట్)తహసీల్దార్ ద్వారా అందించి ఆధార్ ను అప్డేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఎన్ సుధాకర్, డిజిటల్ అసిస్టెంట్ సతీష్, పంచాయితీ జూని యర్ అసిస్టెంట్ ఈ శ్రీనివాసులు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర కలువాయి : మండలంలో మంగళవారం ఉదయం7:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు రాబోవు వర్షాకాలంలో దృష్టిలో ఉంచుకొని 33 కెవి అడ్డంగా ఉన్న చెట్లు తొలగించట జరు గుతున్న కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు , విద్యుత్ వినియోగ దారులు, ప్రజలు సహకరించాలని ఇన్చార్జి ఏఈ జై కుమార్ తెలిపారు.

ఏఎంసీ చైర్మన్ గాలిని సన్మానించిన టిడిపి నేతలు

విశాలాంధ్ర -మనుబోలు: ఏఎంసి చైర్మన్‌గా గాలి రామకృష్ణారెడ్డి బాధ్యతలు చేపట్టడంతో మనుబోలు మండల టిడిపి నేతలు ఆయనకు శాలువా బొకే అందజేసి ఘనంగా సన్మానించారు. ఆయనకు సన్మా నించిన వారిలో ముంగర విజయ్ భాస్కర్ రెడ్డి, కలికి వేణుగోపాల్ రెడ్డి, సాని వెంకట రమణయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిట్టిబాబు,శివుడు రాజా గౌడ్, అమీర్ భాష తదితరులు ఉన్నారు.

చిన్నారులకు తల్లి పాలను పట్టించాలి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు మండలం మోపాడులో గ్రామంలోని మూడవ అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు సోమవారం జరిగాయి. గర్భవతులు, బాలింతలు, పిల్లలు హాజ రయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రభావతి పుట్టిన బిడ్డ నుంచి రెండు సంవత్సరాల వరకు చిన్నారులకు తల్లి పాలను పట్టించాలనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ లలితా లక్ష్మి, శ్రీలక్ష్మి, శుభాషిణి హాజరయ్యారు.

బార్ అసోసియేషన్ బాధ్యులకు సన్మానం

విశాలాంధ్ర- నెల్లూరు టౌన్ : నెల్లూరు అనిల్ గార్డెన్స్‌లో ఆది వారం రాత్రి నెల్లూరు బార్ అసోసి యేషన్ ఎన్నికల్లో గెలు పొందిన వీసీఎస్సార్ ప్యానల్ విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా అసోసియేషన్ ఎన్నికల్లో గెలుపొందిన వీసీఎస్సార్ ప్యానల్ సభ్యులు ప్రసంగించారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు పులిమి అయ్యప్ప రెడ్డి, నక్కల నాగరాజు యాదవ్ ను బహుజన ప్రజా సంఘం జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది ఇర్ల వెంకటరమణయ్య శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ న్యాయం కోసం వచ్చే పేదలకు అండగా నిలబడాలని కోరారు.

క్రీడలు యువతలో క్రమశిక్షణతో పాటు ఫిజికల్ ఫిట్‌నెస్‌కు దోహదపడుతాయి – ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : క్రీడలలో రాణించాలంటే శారీరక శక్తి మాత్రమేకాదు, సహనం,తోటి ఆటగాళ్లను కలుపుకు పోయే నాయకత్వం లక్షణాలు కలిగి వుండాలన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. బుచ్చిరెడ్డి పాళెంలోని డిఎల్ఎన్ఆర్ హైస్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డి టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణతో పాటు ఫిజికల్ ఫిట్ నెస్ కుదోహద పడుతాయన్నారు. గెలుపు అనే లక్ష్యాన్ని చేరుకోవాలంటే అలుపెరుగని సాధన గెలవగలంఅన్న ఆత్మవిశ్వాసం చాలా అవసరమన్నారు. సోషల్‌మీడియా మాయ లోపడి యువతసమయాన్ని వృధాచేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు పిల్లలను బాల్యంనుంచే క్రమశిక్షణకు మారు పేరైన క్రీడలపట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత మన అందరిపై వుందన్నఆమెఅన్నారు. కబడ్డి క్రీడాకారులను ప్రోత్స హించి జిల్లా స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహకులను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలోబుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు యరటపల్లి శివ కుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్లతో పాటు బుచ్చి పట్టణ కౌన్సిలర్లు స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జిల్లా డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు ఏసీసుబ్బారెడ్డి స్టేడియంలో జిల్లా డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ వార్షిక జనరల్ బాడీ సమావేశంసోమవారంనిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోట కృష్ణ మోహన్, ఇన్చార్జ్ జి.విజయకుమార్ లు పాల్గొన్నారుఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కోటకృష్ణ మోహన్ మాట్లాడుతూడాన్స్ స్పోర్ట్స్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ఒలింపిక్స్ లో స్థానం సంపాదించిందని తెలియజేయడం జరిగింది.ఈ క్రీడలో ప్రావిణ్యత సాధించడం ద్వారా విద్యార్థులకు సువర్ణ అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఇంచార్జ్ జి విజయ్ కుమార్ మాట్లాడుతూ డాన్స్ స్పోర్ట్స్ జిల్లాలో అభివృద్ధి పరచడం కోసంమండల స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులకు అవగాహన సదస్సులు నిర్వహించి డాన్స్ స్పోర్ట్స్‌లో ప్రావీణ్యత సాధించడంవల్ల విద్యార్థులకు విద్యా ఉపాధి రంగాలలో ఉన్నటువంటి అవకాశాలను ప్రతి ఒక్కరికి తెలియజేసినెల్లూరు జిల్లాలో డాన్స్ స్పోర్ట్స్ఉన్నత స్థాయిలో నిలబెట్టే విధంగా నూతనంగా ఏర్పడిన జిల్లా కమిటీ కృషి చేయాలని కోరారు. అనంతరం నెల్లూరు జిల్లా డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా షేక్ ఖాజా రహంతుల్లా, వైస్ ప్రెసిడెంట్‌గా నెల్లూరులావణ్య, సెక్రటరీగాషేక్ హుస్నారా, జాయింట్ సెక్రటరీగా ఏ.రమేష్ కుమార్, కోశాధికారిగా జి మాలి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా షేక్ హనీష్ బాబు, షేక్ సర్దార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర బాధ్యులను ఘనంగా సన్మానించారు.

అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి

విశాలాంధ్ర:-మనుబోలు : అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద సోమవారం నిరసనకు దిగారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలా కనీస వేతనం అంగన్వాడీలకు 26వేలు ఇవ్వాలని లేదంటే 18వేలు అయినా ఇచ్చి తీరాలని డిమాండ్ చేశారు అదేవిధంగా 2022 సంవత్సరంలో ఇచ్చిన స్మార్ట్ఫోన్లు ఇప్పుడున్న పని ఒత్తిడికి యాప్ లకు సపోర్టు చేయడం లేదని వివరించారు. లబ్ధిదారుల ఫోటోలు తీయాలన్నా ఇన్ అవుట్ చేయాలన్న ఫోన్లు పనిచేయడం లేదని తెలిపారు. జిల్లాలోని 12 ప్రాజెక్టులకు సంబంధించి ఫోన్లు తిరిగి వీడికి ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ఆరు నెలలుగా కొత్త ఫోన్లు ఇస్తామని ప్రభుత్వం కాలయాపన చేస్తోంది అని విమర్శించారు. కొత్త ఫోన్లు ఇచ్చేవరకు రికార్డ్ వరకు మాత్రమే చేస్తామని హెచ్చరించారు. యూనియన్ నిర్ణయానికి కట్టుబడి ప్రతి అంగనవాడి నిరసనకు దిగారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి జిల్లా కార్యదర్శి రెహనా బేగం మండల కార్యదర్శి అధ్యక్షురాలు సుగుణమ్మ, లక్ష్మీకాంతమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, మండల కార్యదర్శి ఇరగాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కారించాలి

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్ : జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పర్రి బాలకృష్ణ కోరారు.ఆగస్టు 4 జర్నలిస్టుల హక్కుల దినోత్సవం సందర్భంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన భవన్ ప్రాంగణం వద్దజర్నలిస్టులసమస్యల పై కలెక్టర్ ఓఆనంద్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగిందనీ చెప్పారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఏపీడబ్ల్యూజేఎఫ్ ,ఏపీ బీజేఏ రాష్ట్ర కమిటీపిలుపు ఇచ్చిందన్నారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు.జర్నలిస్టులకు సంబంధించి హెల్త్ కార్డులు అప్లై చేసుకున్నప్పటికీ కార్పొరేట్ హాస్పిటల్స్ వైద్యం నిరాకరిస్తున్నాయని ఈ సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలో అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇంటి స్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మించే ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టు వృత్తి ప్రమాదంలో పడిందని జర్నలిస్టులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ప్రభుత్వాలు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అర్హులైన ప్రతి జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరారు .బీహార్ ప్రభుత్వం జర్నలిస్టులకు పెన్షన్ మొత్తాన్ని ఆరువేల నుంచి 15000 పెంచిందని ఆయన చెప్పారు. జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు వీలుగా రాష్ట్రంలో హోం శాఖ మంత్రి నేతృత్వంలో హైపవర్ కమిటీ జిల్లాలో ఉన్నత పోలీసు అధికారులతో కూడిన కమిటీలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి కె సుధాకర్ ,ఏపీ బీజేఏ జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టులు నరసింహులు, కే కోటేశ్వరరావు, యువి రమణయ్య, పి.వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

గీతామయి వృద్ధాశ్రమంలో కందికట్ల రాజేశ్వరి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : నగరంలోని బాలాజీ నగర్ లో ఉన్న గీతా మయి వృద్ధాశ్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి జన్మదిన వేడుకలు నిర్వహించారు. సంఘీ ఆర్ట్స్ నిర్వాహకుడు బండారు శ్రీనివాసులు, పత్తి మల్లికార్జున ఆధ్వర్యంలో ఆమె జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి అందరికీ పించిపెట్టారు. కందికట్ల రాజేశ్వరి మాట్లాడుతూ తన సోదరులు, వృద్ధుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో కత్తెర మల్లికార్జున, సిరి శీనయ్య, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ఆర్జే టెక్నాలజీస్‌లో ప్రకాశం కళాశాల విద్యార్థులకు ఉద్యోగ విజయం

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరులోని ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఐటీ సంస్థ ఆర్జే టెక్నాలజీస్ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో విజయవంతంగా ఎంపికయ్యారు. సంస్థ రూ.3 లక్షల వార్షిక వేతనంతో "సాఫ్ట్‌వేర్ డెవలపర్" పోస్టులకు నియామకాన్ని చేపట్టింది.పరీక్ష విధానం మూడు దశలుగా జరిగింది – రాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్ ఆర్ ఇంటర్వ్యూ. ఈ దశలన్నింటిలో తమ ప్రతిభను చాటిన నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. వీరిలో సైబర్ సెక్యూరిటీకు చెందిన నువ్వుల మనస, దుగ్గిరెడ్డి అపూర్వ, సిఎస్ఈకు చెందిన షేక్ సమ్రిన్, ఏఐకు చెందిన అన్నేం శివ భారతి ఉన్నారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ %-%"తల్లిదండ్రులు తమ పిల్లలను నమ్మకంతో మా కళాశాలలో చేర్పించారు. వారి ఆశలు నెరవేర్చే విధంగా పరిశ్రమల అవసరాల మేరకు విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నాం. ఎంపికైన విద్యార్థులకు అభినందనలు. ఇతర విద్యార్థులు కూడా కళాశాల మార్గదర్శకాలను పాటిస్తూ కష్టపడితే, మరిన్ని అవకాశాలు తప్పక లభిస్తాయి" అని పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ %-%"ఈ విజయాలు విద్యార్థుల నైపుణ్యానికి నిదర్శనం. ప్రతి ఒక్కరు లక్ష్యంతో ముందుకు సాగితే, మల్టీనేషనల్ కంపెనీల్లో స్థిరమైన భవిష్యత్తు సాధ్యం. ఎంపికైన విద్యార్థులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారు" అని అన్నారు.ఈ విజయానికి తోడ్పాటినందించిన ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు ఎన్.ఎల్. సాహిత్య, సుమలత నల్లూరి, వైస్ ప్రిన్సిపల్ హరి బాబు, శాఖాధిపతులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది అందరూ ఎంపికైన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు.

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు సిటి, నెల్లూరు రూరల్, టి.పి. గూడూరు, ఇందుకూరిపేట, వెంకటాచలం, పొదలకూరు, సంగం, కోవూరు, ఎ.ఎస్.పేట, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు, కొండాపురం, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, గుడ్లూరు, సైదాపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332